# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## ప్రాంతీయ వార్తలు

తేదీ: 07-01-2025 సమయం : సాయంకాలం 6 గం. 10 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు పేర్కొన్నారు.
- ❖ విశాఖపట్టణం, తిరుపతి నగరాల్లో త్వరలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు.
- ❖ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేపు సాయంత్రం పాల్గొనున్నారు.
- ❖ విశాఖలో రేపు జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను హోం మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు.

======================

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజక వర్గంలో పర్యటన కొనసాగుతోంది. ఈ రోజు ఉదయం కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ప్రారంభించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ... కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కుప్పంలో అత్యున్నత ప్రమాణాలతో మౌలిక వసతులను కల్పించి యువతకు ఈ ప్రాంతాన్ని ఒక గమ్య స్థానంగా నిలుపుతామని చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...

(వాయిస్ 30 సెకన్లు)

======================

విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో త్వరలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఈరోజు సమీక్షా

సమావేశం నిర్వహించారు. ఇటీవల విజయవాడ నగరంలో నిర్వహించిన ఇన్వెస్టర్ల సదస్సులో వచ్చిన ప్రతిపాదనలపై అధికారులతో మంత్రి చర్చించారు. అలాగే పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి పనుల ప్రగతిపైనా మంత్రి సమీక్షించారు. పనులకు సంబంధించిన పలు వివరాలను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. త్వరలోనే ఆయా పర్యాటక ప్రాంతాల్లో పర్యటిస్తానని, తానే స్వయంగా పర్యాటకాభివృద్ధి పనులు పర్యవేక్షిస్తానని మంత్రి చెప్పారు.

======================

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు విశాఖపట్నంలో పర్యటించనున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన సాయంత్రం పాల్గొనున్నారు. అంతకముందు సిరిపురం దత్ ఐ ల్యాండ్ నుండి సభా ప్రాంగణం వరకు సుమారు ఒకటిన్నర కిలో మీటర్ల మేర రోడ్ షో జరగనుంది. ఈ రోడ్ షో 45 నిముషాల పాటు కొనసాగనుంది. రోడ్ షో లో నరేంద్ర మోడీతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ కూడా పాల్గొంటారు. రేపు జరగబోయే సభా ప్రాంగణానికి 2 కిలోమీటర్ల పరిధిలోని రోడ్డు మార్గాల్లో పోలీసులు పలు ట్రాఫిక్ ఆంక్షలు జారీ చేశారు.

======================

అనకాపల్లి జిల్లాలో లక్ష కోట్ల రూపాయలకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయబోతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రేపు జరగనున్న ప్రధానమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి ఈరోజు పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన సంవత్సరంలో జరుగుతున్న మొట్టమొదటి అతిపెద్ద సభ ఇదే కావడం గర్వకారణంగా వుందన్నారు. భారీ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన తరుణంలో ఈ సభను ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తున్నారని మంత్రి మాట్లాడుతూ...

(వాయిస్ 30 సెకన్లు)

======================

అనకాపల్లి జిల్లాలో లక్ష కోట్ల రూపాయలకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయబోతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రేపు జరగనున్న ప్రధానమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి ఈరోజు పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన సంవత్సరంలో జరుగుతున్న మొట్టమొదటి అతిపెద్ద సభ ఇదే కావడం గర్వకారణంగా వుందన్నారు. భారీ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన తరుణంలో ఈ సభను ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తున్నారని మంత్రి మాట్లాడుతూ...

(వాయిస్ 31 సెకన్లు)

======================

హెచ్ఎంపివి వ్యాధిపట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజయనగరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి (డిఎంహెచ్ఓ) డాక్టర్ ఎస్.జీవనరాణి తెలిపారు. ఈరోజు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా వైద్యారోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వ పరంగా కృషి జరుగుతోందన్నారు. సీజనల్ వ్యాధులను అదుపు చేసేందుకు జిల్లాలో అన్ని రకాల జాగ్రత్తలను తీసుకున్నామని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే సరైన ఫలితాలు వస్తాయన్నారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుంచి ఇంటింటి సర్వేను ప్రారంభిస్తామని, దీనికి ప్రజలంతా తమవంతు సహకారం అందించాలని ఆమె కోరారు.

విరామం

======================

భూముల రీ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని పార్వతీపురం మన్యం జిల్లా సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. ఈరోజు పార్వతీపురం మండలం గోపాలపురం గ్రామంలో రీ-సర్వే ప్రారంభోత్సవ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భూముల రీ సర్వే ప్రక్రియ, పరిశీలన సమయంలో ఉండాల్సిన పత్రాలు తదితర అంశాలను ప్రజలకు వివరించారు. సరైన పత్రాలు లేకుండా పేరు మార్చవద్దని సిబ్బందికి సూచించారు. రైతుల భూములన్నింటినీ రీ సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు.

======================

తిరుమలలో వైకుంఠ ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కార్యనిర్వహణాధికారి జె.శ్యామలారావు పేర్కొన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఈనెల 10 నుంచి 19వ తేదీ వరకు తిరుమలలో వైకుంఠ ద్వారాలు భక్తుల దర్శనార్థం తెరిచి ఉంటాయని చెప్పారు. వైకుంఠ ఏకాదశి టోకెన్లను ఆన్ లైన్ ద్వారా ఇప్పటికే భక్తులకు  అందించామని, ఆఫ్ లైన్ ద్వారా 9వ తేదీ ఉదయం 5 గంటలకు జారీ చేస్తున్నామని తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలు, తిరుమల బాలాజీనగర్ లోని కమ్యూనిటీ హాల్లోని ఒక కేంద్రంలో మొత్తం 94 కౌంటర్ల ద్వారా ఈ టోకెన్లను జారీ చేస్తున్నామని శ్యామలారావు వెల్లడిస్తూ...

(వాయిస్ 35 సెకన్లు)

======================

మాదకద్రవ్యాల నేరాలను అరికట్టడంతో పాటూ గంజాయి నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ "ఈగల్" బృందం ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటించింది. ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష్ణ నాయకత్వంలో జిల్లా పోలీసులు పెదబయలు మండలం పాతపాడు గ్రామంలో సుమారు 8 ఎకరాల గంజాయి సాగును ధ్వంసం చేసారు. అనంతరం రవి కృష్ణ స్థానికులతో మాట్లాడి గంజాయి సాగు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గంజాయి సాగు, రవాణా అరికట్టేందుకు... ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. డ్రోన్ సేవల ద్వారా అక్రమ మాదకద్రవ్య ఉత్పత్తి వల్ల పెరుగుతున్న ముప్పును ఎదుర్కొనే ప్రయత్నం కొనసాగుతోందని ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ...

(వాయిస్ 33 సెకన్లు)

======================

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా అదనపు బస్సులు నడపనుంది. రేపటి నుంచి ఈ నెల 13వ తేదీ వరకూ ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. అందులో భాగంగా హైదరాబాద్ నుంచి 2 వేల 153 బెంగళూరు నుంచి 375, విజయవాడ నుంచి 300 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. తిరుగు పయనంలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు 3 వేల 200 ప్రత్యేక బస్సులను నడపనున్నామని ప్రకటించింది. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలుండవని, సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తామని ఏపీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది.
డెస్క్

======================
======================